క్లుప్తంగా

క్రీడాకారులకు సన్మానం



క్రీడాకారులను సన్మానిస్తున్న ధనుంజనేయులు

భువనగిరి : అక్టోబర్ 27వ తేదీన నల్లగొండలోని మేకల ఆభినవ్ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్–17 హకీ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా యువజన క్రీడల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సందీప్, సాయిగణేష్, దుర్గాప్రసాద్‌లను జిల్లా అధికారి ధనుంజనేయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర పోటీలు ఈ నెల 5,6,7వ తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో జరగనున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు పోటీల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది మురళి, శ్రీనివాస్ ఉన్నారు.

రాష్ట్ర కార్యదర్శిగా అశోక్ ఎన్నిక

భువనగిరిటౌన్: బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శిగా భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన ఏశాల అశోక్‌ను ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 1న నిర్వహించిన సమావేశంలో అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హోటళ్లలో స్పెషల్ డ్రైవ్

భువనగిరి : పట్టణంలోని పలు హోటల్స్‌లో శనివారం ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, మున్సిపల్ కమిషనర్‌రామాంజులరెడ్డితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హోటల్స్‌లోని పరిశుభ్రత, నియమాలు పాటించని వారికి నోటీసులు జారీ చేసి రూ. 30వేల జరిమానా విధించారు. ప్రజలకు అందించే ఆహారం పరిశుభ్రంగా, నాణ్యమైనదిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో సదర్ సమ్మేళనం

భువనగిరి : దీపావళి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని రామునికుంతలో శనివారం రాత్రి సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కదారి శివ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ హాజరై సదర్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కదారి ఆనంద్, పుట్ట వీరేష్, సతీష్, మర్రి పాండు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల తనిఖీ

భువనగిరి క్రైం : జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విన్ కుమార్ శనివారం భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలోని పలు మెడికల్ షాపులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్స్, కొనుగోలు, విక్రయ బిల్లులను పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గురుకుల కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



వేడుకలో పాల్గొన్న విద్యార్థులు

బీబీనగర్: మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ పరిధిలో గల గురుకుల మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా 2024–25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు తీసుకున్న నూతన విద్యార్థులను ఆహ్వానిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటా పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయురాలు నిరుప, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భూమి సర్వే చేయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామం నుంచి మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామానికి వెళ్లే రోడ్డు స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేయించి హద్దులు నాటించాలని కోరుతూ లింగోజిగూడెం గ్రామానికి చెందిన పలువురు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏఆర్ఐ బాణాల రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రమేష్, శ్రీనురెడ్డి, కెఎంరెడ్డి, పర్నె శేఖర్‌రెడ్డి, ఎర్ర గణేష్, ఈ.దామోదర్‌రెడ్డి, ఎర్ర నర్సింహ, పి.మహేశ్వర్‌రెడ్డి, శెట్టయ్య, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

● ఖిలాపై మంచు దుప్పటి



భువనగిరి పట్టణంలో శనివారం ఖిలాపై పరుచుకున్న మంచు

హైకోర్టు జడ్జిని కలిసిన న్యాయవాదులు



హైకోర్టు జడ్జి జస్టిస్ కూనూరు లక్ష్మణ్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న న్యాయవాదులు

రామన్నపేట: హైకోర్టు జడ్జి జస్టిస్ కూనూరు లక్ష్మణ్‌ను శనివారం రామన్నపేట బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు బోగారం గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిశారు. దీపావళి వేడుకలకు హాజరయ్యేందుకు గాను ఆయన తన స్వగ్రామానికి వచ్చారు. బార్ అసోషియేషన్ సభ్యులు ఆయనకు జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు.జడ్జిని కలిసిన వారిలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎంఎ మజీద్, పి.అశోక్‌కుమార్, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హన్మంత్, బి.డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, నోముల స్వామి, దినేష్‌కుమార్, యాదాసు యాదయ్య, సుక్క శ్రవణ్‌కుమార్, దంతూరి సత్తయ్య, మామిడి వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ప్రతిపాదనను వెనక్కితీసుకునే వరకు పోరాటం



రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న నాయకులు

రామన్నపేట : రామన్నపేటలో అంబుజాసిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్ తెలిపారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం వెల్లంకిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహారదీక్షలను వారు ప్రారంభించి మాట్లాడారు. గతనెల 23న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు ముక్తకంఠంతో పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేఖించడం జరిగిందని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, మాజీఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, తాటిపాముల శేఖర్ గౌడ్,ఫజల్‌బేగ్, ఆవనగంటి నాగేష్, బర్ల గణేష్,పోచబోయిన మల్లేశం, నకిరేకంటినరేందర్, గూని రాజు, తూడి సంజయ్, కుర్మ మహేందర్, కట్ట మహేందర్, గుర్రం మహేష్, బండ్ల హరీష్, తాటిపాముల నవీన్, రాజు,నరేష్,శ్రీకాంత్ పాల్గొన్నారు. వివిధపార్టీల నాయకులు అయిటిపాముల పెద్దులు,తాటిపాముల స్వామి, నకిరేకంటి రవిందర్, నవీన్, వనం పురుషోత్తం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

చౌటుప్పల్ : జాతీయ విద్యుత్ వినియోగదారుల దినోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నామని ట్రాన్స్‌కో చౌటుప్పల్ డీఈ మల్లికార్జున్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. డివిజన్ పరిధిలోని చౌటుప్పల్, నారాయణపురం, రామన్నపేట, వలిగొండ, పోచంపల్లి మండలాలకు సంబంధించిన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం వరకు చౌటుప్పల్‌లో రోడ్డులో ఉన్న వలిగొండ రామన్నపేట, వలిగొండ మండలాలకు సంబంధించి రామన్నపేట కార్యలయంలో నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

జయప్రదం చేయాలి

భువనగిరి : పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో అదివారం జరిగే విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ట్రాన్స్‌కో భువనగిరి డీఈ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే కార్యక్రమానికి వినియోగదారులు హాజరు కావాలని కోరారు.

మోత్కూరు : మోత్కూరు విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం ఉదయం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఎం. ప్రభాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ పంపు సెట్లు, వినియోగ సామర్థ్య పెంపు, నాణ్యతా ప్రమాణాలు వివరిస్తారని తెలిపారు. మోత్కూరు, ఆత్మకూరు (ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు హాజరు కావాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

సమగ్ర ఇంటింటి సర్వేపై అవగాహన

ఆత్మకూరు(ఎం): ఈ నెల ఆరు నుంచి నిర్వహించతల పెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అధికారులు గృహాలను గుర్తించి ఇంటి యజమానికి అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా మండల కేంద్రంలో శనివారం గృహాలను గుర్తించారు. సర్వే సందర్భంగా నియమించబడిన సిబ్బందికి వివరాలను తెలిపి సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ రాములు నాయక్, అంగన్‌వాడి టీచర్ శ్రీవాణి పాల్గొన్నారు.

వైద్య సేవలను వినియోగించుకోవాలి

మోటకొండూర్ : ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శిల్ప అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 రకాల సూపర్‌స్పెషాల్టీ అవుట్ పేషంట్ సేవలను ప్రారంభించి రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో జనరల్ మెడిసిన్ ఔట్ పేషంట్ సేవలు సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ రోగులకు ఓపీ చూశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్, సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకం పనుల పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని ఎర్రంబెల్లి, బొల్లెపల్లి గ్రామాల్లోని జాతీయ ఉపాధి హామీ పథకం పనులను శనివారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు అర్జున్, హుసేన్ సందర్శించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల రికార్డులను తనిఖీ చేశారు. పెన్షన్‌దారులు, ఉపాధిహామీ కూలీల అడిగి వివరాలు తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యుల పనితీరు, రికార్డులను తనిఖీ నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్, ఎంపీఓ దినాకర్, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఏపీఓ బాలస్వామి, ప్లాంటేషన్ ప్రాజెక్టు మేనేజర్ ఇనాయత్ అలీ, పంచాయతీ కార్యదర్శులు పద్మారెడ్డి, హేమలత, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీఎం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కంతమహేశ్వర స్వామికి బోనాలు

వలిగొండ : మండలంలోని ప్రొద్దుటూరులో గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం కంత మహేశ్వర స్వామి,సురమాంబ దేవికి బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మ, మైసమ్మ తల్లి ఆలయాలకు వెళ్లి మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

బీరు బాటిల్‌లో నాచు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని మహంకాళి వైన్స్‌లో శనివారం ఓ వ్యక్తి కింగ్ ఫిషర్ కంపెనీకి చెందిన ఆరు బీర్లు కొనుగోలు చేశాడు. అందులో ఒక బీరులో పూర్తిగా నాచుతో నిండి ఉంది. వైన్స్ నిర్వాహకులను ప్రశ్నించగా డిస్టిలరీ నుంచి మాకు ఇలాంటి బీర్లు సరఫరా అవుతున్నాయని తెలిపారు. ఈ ఘటనపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

5న ఇందిరాపార్కు వద్ద ధర్నా

భూదాన్‌పోచంపల్లి: అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 5న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలో ధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో, క్యాబ్ డ్రైవర్లు వీధిన పడ్డారని అన్నారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ జిల్లా అధ్యక్షుడు గనబోయిన వెంకటేశ్, భవననిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చేరాల లింగయ్య, బాలయ్య, ఆటోయూనియన్ అధ్యక్షుడు కొండమడుగు సత్తయ్య, మల్లేశ్, సహదేవ్, నాగయ్య, రమేశ్, కిరణ్, కుమార్ పాల్గొన్నారు.

టీకాలు క్రమం తప్పకుండా వేయించాలి

భూదాన్‌పోచంపల్లి: ఆయా వయస్సు కల్గిన పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా వేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని గాంధీనగర్, రాంనగర్, నారాయణగిరిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. యూనివర్సల్ ఇమ్యునేషన్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అందిస్తున్న వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. అనంతరం వైద్యసిబ్బంది పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి శ్రీవాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతారెడ్డి, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, శ్రీదేవి, ఫార్మాసిస్ట్ ప్రదీప్, కృష్ణవేణి, ల్యాబ్‌టెక్నిషియన్ పద్మ, పల్లెదవఖాన డాక్టర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

భువనగిరి : గురుకుల, హాస్టళ్లలోని విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సందర్భంగా పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక కిసాన్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ హాస్టల్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. యువజన కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు ప్రదీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు పిట్టల బాలరాజ్, సుధాకర్, శ్రీనివాస్, షానూర్, భాస్కర్, ఉపేందర్, మహేందర్, ప్రభాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'పోరుబాట'ను విజయవంతం చేయాలి

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర తాజా మాజీ సర్పంచ్‌ల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 4న చలో హైదరాబాద్ సర్పంచ్‌ల పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య కోరారు. శనివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని నెలలుగా సర్పంచ్‌లకు రావాల్సిన బకాయి బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని గాంధేయ మార్గంలో పలు నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని, అయినా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచ్‌లు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గణేష్

బొమ్మలరామారం: మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలనే డిమాండ్‌తో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆదేశాల మేరకు చేపట్టిన చలో హైదరావాద్ పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కోశాధికారి పూడూరి నవీన్ గౌడ్, మేడబోయిన గణేష్ కోరారు. శనివారం స్థానికంగా నిర్వహించిన సమావేశగబట్కీరు బీరప్ప,నోముల రాంరెడ్డి, దీరావత్ పాండు నాయక్, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు

చౌటుప్పల్ : దాడికిపాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ యాదగిరి తెలిపారు. పట్టణ కేంద్రంలోని బావర్చి హోటల్ ముందున్న పాన్‌షాపు వద్దకు శుక్రవారం రాత్రి రత్నానగర్‌కాలనీకి చెందిన పస్తం మల్లేష్‌తోపాటు మరో ఇద్దరు వ్యక్తులు వెళ్లారు. అరేయ్ సిగరేట్ ఇవ్వు అని అడిగారు. దాంతో దుకాణాదారుడు సోహెల్ స్పందించి మంచిగా మాట్లాడు అని అన్నాడు. దానికి కోపోద్రిక్తులైన సదరు వ్యక్తులు పరుష పదజాలంతో దూషించారు. కర్రతో సోహెల్‌తోపాటు అతని స్నేహితుడు మాజిద్‌లపై దాడికి పాల్పడి గాయపర్చారు. గాయపడిన వారిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. బాధితులు శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

మూసీ పునరుజ్జీవంతో ఉమ్మడి జిల్లాకు మేలు

● నకిరేకల్‌ఎమ్మెల్యే వేముల వీరేశం



మూసీ నదిని పరిశీలిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన మూసీ పునరుజ్జీవ కార్యక్రమంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. వలిగొండ మండలం నెమలికాల్వ వద్ద మూసీనదిని, ఇంద్రపాల నగరం పెద్దచెరువును ఆయన శనివారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. మూసీ కాలుష్యం ప్రభావం వల్ల మానవ మనుగడకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర విమర్శలు మానుకుని నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాలని కోరారు. ఆయనవెంట కాంగ్రెస్‌పార్టీ జిల్లానాయకుడు పూస బాలకిషన్, నాయకులు పెద్దగోని వెంకటేష్, గర్దాసు సురేష్, మందడి గోపాల్‌రెడ్డి, మండల జానీ, చిన్నపాక ప్రభాకర్, వరికుప్పల రాజమల్లు, నక్క వెంకటేష్, మిర్యాల వెంకన్న , మల్లేష్, రాఘవులు, మల్లేష్, మహేష్, ఎల్లేష్, విజయ్, నర్సింహ, క్రిష్ణ, నరేష్, విక్కి, అర్జున్, మచ్చేందర్, సాయి, సందీప్ తదితరులు ఉన్నారు.

కుల గణనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

ఆలేరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిబోయే కుల గణనను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం ఆలేరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో కులగణనపై అవగాహన కార్యక్రమాన్ని డీసీసీ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో వివిధ కుల సమూహాల మధ్య సంపద, అధికార పంపణీలో అసమానతలు, బహిర్గతం చేయడంలో కుల జనగణనకు ప్రాముఖ్యత ఉందన్నారు. బీసీ, వివిధ కులాలకు చెందిన ప్రతి కుటుంబం సామాజిక స్థితి, ఆదాయ, సంపద, విద్య, ఉపాధి, రాజకీయ, ప్రాతినిధ్యం వంటి వివిధ అంశాలను మదింపు చేయడం సర్వే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో టిపిసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఈసారపు యాదగిరిగౌడ్, నీలం పద్మ, మాదర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



మృతుడి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : మండల కేంద్రంలోని బుడగజంగాల కాలనీకి చెందిన కొళ్లం దశరథ, కొళ్లం స్వామిల కుమారులు జీవన్, కిరణ్ గురువారం మూసీవాగులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాద వశాత్తు నీటిలో మునిగి మృతిచెందారు.శనివారం మృతుల కుటుంబాలను స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో భీమా నాయక్ ,చిట్టెడి జనార్ధన్ రెడ్డి, నూతి రమేష్,బాధ రాజు బాల్ నర్సింహ, బెలిద నాగేశ్వర్, పబ్బు ఉపేందర్ బోస్, చిలుగురి సతి రెడ్డి, గరిసె రవి, కుందారపు కొమురయ్య, బద్దం సంజీవ రెడ్డి, కంకల కిష్టయ్య, బతిని సహదేవ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి.. పేదలకు వరం



ఎల్లంబావి గ్రామంలో చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ రూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరమని మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి నల్ల నరేందర్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ కంది భూపాల్‌రెడ్డి అన్నారు.మండలంలోని సింగరాయచెర్వు గ్రామానికి చెందినసప్పిడి గోపాల్‌రెడ్డికి రూ.60వేలు,ఎల్లంబావి గ్రామానికి చెందిన కంది లావణ్యకు రూ.25వేలు,కంకల బుచ్చయ్యకు రూ 9వేలు,ఎనుగు మల్లారెడ్డి కి రూ.42వేలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిఫార్సుతో మంజూరైనా ముఖ్యమంత్రి సహయనిధి చెక్కులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సప్పిడి దామోదర్‌రెడ్డి, కంది రవికాంత్‌రెడ్డి,నాయకులు బోరెం వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,తొర్పునూరి లింగస్వామి,నీళ్ళ రామస్వామి,కంది మల్లారెడ్డి,బాలం పవన్,పన్నాల మధు తదితరులు పాల్గొన్నారు.

మద్యం అమ్మితే చర్యలు

చౌటుప్పల్ రూరల్: గ్రామాల్లో బెల్ట్‌షాప్‌లు నిర్వహిస్తూ మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ యాదగిరి హెచ్చరించారు. మండలంలోని పంతంగి,రెడ్డిబావి గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్‌షాప్‌లలో శనివారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. రెడ్డిబావి గ్రామస్టేజి వద్ద అనిల్ దాబా,పంతంగి గ్రామంలో బోయ దానయ్య కిరాణం షాపులో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 28బీర్లు, మద్యం బాటిళ్ల సాధీనం చేసుకుని బోయ దానయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శివాలయంలో కార్తీకమాస పూజలు

రామన్నపేట: మండలంలోని వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో శనివారం కార్తీక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.అష్టోత్తర పూజల అనంతరం ఆకాశదీపం వెలిగించారు. కార్యక్రమంలో ఆలయపూజారి విద్యాసాగరశర్మ చైర్మన్ వనం సత్తయ్య,గ తాటిపాముల స్వామి, రావీటి సతీష్, పోచబోయిన జంగయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



సంస్థాన్‌నారాయణపురం : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కుంభం శ్రీనివాస్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండలంలోని సర్వేల్ గ్రామంలో శనివారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ధాన్యాన్ని దళారులను అమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి, ఏవో పావని, వైస్ చైర్మన్ చెన్నోజు బ్రహ్మాచారి, సీఈఓ శ్రీకాంత్, నర్సింహారెడ్డి, శ్రీశైలం, మంజుల, పద్మ, యాదవరెడ్డి ఉన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ పంటను దళారులకు అమ్మవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగయ్య గౌడ్, ఏఈఓ దేవరకొండ శివాణి, భూమండ్ల శ్రీనివాస్, రామకృష్ణ, ఎగ్గిడి బాలయ్య, గవ్వ సిద్దులు, బాల్ద మధు, భద్రారెడ్డిఉన్నారు.



మోటకొండూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మదార్‌గౌడ్

వలిగొండ : ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శనివారం మండలంలోని చిత్తాపురం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని మార్కెట్లలో పోసి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నేటికీ మార్కెట్లను ప్రారంభించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, ఎటెల్లి నర్సింహ, ఏనుగుల నర్సింహా, భూపతి రాములు, కందుల మత్స్యగిరి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలో ధాన్యాం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శనివారం హుస్నాబాద్, బొమ్మయిపల్లి, రైల్వే స్టేషన్‌లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, పట్టణ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, కల్లూరు నాగమణి, పట్టణ నాయకులు దండుగిరి, బొమ్మాయిపల్లి శాఖ కార్యదర్శి బండి రవి, బండి వెంకటేశం, వల్లపు సత్తయ్య, లక్ష్మమ్మ, బండి నరసింహ, గుజ్జు సుక్కయ్య, బుడిగే పద్మ, గుజ్జు కనకమహాలక్ష్మి ఉన్నారు.

ధ్యాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

భువనగిరి రూరల్ : కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశం ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో అనాజిపురం గ్రామ మార్కెట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రైతులు తేమ శాతం లేకుండా చూడాలి

యాదగిరిగుట్ట రూరల్: రైతులు తేమ శాతం లేకుండా చూసుకుని తమ వడ్లను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని యాదగిరిగుట్ట మండల వ్యవసాయాధికారిణి సుధారాణి అన్నారు. మండలంలోని దాతర్‌పల్లి, రాళ్లజనగాం గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. తేమ శాతం 17 శాతం కంటే తక్కువ ఉండాలని, రైతులు తమ వడ్లను ఆరబెట్టుకుని సెంటర్‌లకు తీసుకుని రావాలని సూచించారు. అన్నదాతలు అధైర్యపడవద్దని, ప్రభుత్వానికి తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు రైతులు తదితరలు పాల్గొన్నారు.



చిత్తాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఐకేపీ) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఏపీఎం అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య పాల్గొననున్నట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

అడ్డగూడూరు: రైతులు పండించిన ధాన్యానికి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు దక్కుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండలంలోని ధర్మారం,అడ్డగూడూరు, డి.రేపాక, చౌల్లరామారం, కోటమర్తి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రయ్య, ఏపీఎం వెంకటేశ్వర్లు ,ఏఓ పాండురంగా చారి,పోలేబోయిన లింగయ్య, శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.